RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

సోమవారం 24 ఆగస్టు 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 352 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను


ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.


ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## డీలిమిటేషన్ బిల్లు కోసమే లోక్‌సభను ఇంకా కొనసాగిస్తున్నారా

- మోదీ సర్కార్‌పై జైరాం రమేశ్ విమర్శలు
- 'డీలిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం అమిత్ షా 2/3 మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నారా?'
- లోక్‌సభ ప్రొరోగేషన్ ఆలస్యం వెనుక దురుద్దేశాలు ఉన్నాయా
- కేంద్రంపై జైరాం రమేశ్ ధ్వజం





## పరిశ్రమలకు కొత్త ఊపు

- ప్రపంచ నౌకా నిర్మాణ కేంద్రంగా మారగల సత్తా భారత్‌కు ఉంది
- బంగాల్‌లో రూ.3,500 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులకు రాజ్‌నాథ్ శంకుస్థాపన
- జీఆర్ఎస్ఈకి మూడు, యంత్ర ఇండియాకు రెండు ప్రాజెక్టులు
- కొత్త ప్రాజెక్టులతో ఉద్యోగాలు, ఎంఎస్ఎంఈలకు అవకాశాలు పెరుగుతాయి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



## మంత్రి పొన్నంతో చర్చలు సఫలం

- సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆటో కార్మికులు
- ఇవాళ్టి అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్ చేస్తామని ప్రకటించిన ఆటో సంఘాల జేఏసీ
- ఆటో కార్మిక సంఘాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలు సఫలం
- బంద్ విరమించిన ఆటో కార్మికుల సంఘాలు

హైదరాబాద్

నేటి అర్ధరాత్రి నుంచి ఆటోలు బంద్ చేస్తామని తెలంగాణ ఆటో, యాప్ ఆధారిత సంఘాల జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు రవాణా శాఖ మంత్రి ఆటో జేఏసీ నాయకులతో చర్చలు జరిపారు. వారి డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో - మిగతా3లో

# రాయబారులుగా నిలవాలి



- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లో తెలుగు ప్రవాసులకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.
- రాజకీయ కోణంలోనే నా అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదు
- కేంద్రం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నాని వెల్లడి
- లండన్‌లో తాము చేపట్టిన పర్యటన అత్యంత విజయవంతమైంది
- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా బలంగా ప్రచారం చేస్తూ, రాష్ట్రానికి మంచి రాయబారులుగా నిలవాలి

హైదరాబాద్

రాజకీయ కోణంలోనే తన అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్?రెడ్డి ఆరోపించారు. కేంద్రం అనుమతి నిరాకరించిన నేపథ్యంలో బోస్టన్‌కు వెళ్లలేకపోతున్నానని చెప్పారు. లండన్‌లో తాము చేపట్టిన పర్యటన అత్యంత విజయవంతమైందన్నారు. అక్కడ నిర్వహించిన అన్ని అధికారిక సమావేశాలు, షెడ్యూల్ చేసిన కార్యక్రమాలు పూర్తయ్యాయని రేవంత్?రెడ్డి సోషల్ మీడియాలో పోస్ట్? చేశారు. సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన అంశంలో ఊహించని పరిణామం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం లండన్ పర్యటన ముగించుకొని, ముఖ్యమంత్రి అక్కడి నుంచి నేరుగా అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లాల్సి ఉంది. అయితే, కేంద్ర విదేశాంగ శాఖ ఆయన పర్యటనకు రాజకీయ అనుమతి నిరాకరించింది. విదేశాంగ శాఖ నిర్ణయంతో పర్యటనను అర్ధాంతరంగా రద్దు చేసుకున్న ముఖ్యమంత్రి, అమెరికా వెళ్లకుండానే లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరుగుపయనమవుతున్నారు. ఈ మేరకు లండన్ నుంచే సీఎం రేవంత్ ఒక ప్రకటనను విడుదల చేశారు. గత మూడు రోజులుగా లండన్‌లో తమకు లభించిన అపూర్వ మద్దతుకు అందరికీ హృదయపూర్వక - మిగతా3లో

## కేసు నుంచి తప్పించండి ఎంతైనా ఇస్తాం!

- జనసేన ఎంపీ లింగమనేని కుమారుడు సంజూష్ యాక్సిడెంట్ చేసిన కేసులో పోలీసులతో భారీ మొత్తంలో సెటిల్‌మెంట్
- నిందితుడి కుటుంబం, మాదాపూర్ ఠాణాలో ఓ ఉన్నతాధికారి ఒకే సామాజిక వర్గం కావడంతో సయోధ్య
- అందుకే ఘటన జరిగిన ఐదు రోజులపాటు దాచిపెట్టిన పోలీసులు
- ఎఫ్ఐఆర్‌లో అనుకూల సెక్షన్ల నమోదుపై అధికారులపై రాష్ట్ర పోలీసు బాస్ ఆగ్రహం
- నేడు పోలీసులకు చేరనున్న ఎంవీఐ సమగ్ర నివేదిక




హైదరాబాద్

జనసేన ఎంపీ లింగమనేని రమేష్ కుమారుడు సంజూష్ యాక్సిడెంట్ చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేసు నుంచి తప్పిస్తే ఎంత పెద్ద మొత్తమైనా ఇస్తామని పోలీసులతో చెప్పినట్లు తెలిసింది. మాదాపూర్ ఠాణాలో ఓ ఉన్నతాధికారి, లింగమనేని కుటుంబం ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో భారీ మొత్తంలో సెటిల్‌మెంట్ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 16న హైదరాబాద్‌లో ఇనార్బిట్ మాల్ వద్ద లింగమనేని సంజూష్ తన ఆస్టన్ మార్టిన్ లగ్జరీ కారులో అతివేగంగా దూసుకొచ్చి రోడ్డు దాటుతున్న లైఫ్‌స్టైల్ స్టోర్ ఉద్యోగిని భారతీ ముఖిని ఢీకొట్టడంతో ఆమె మృతి చెందిన సంగతి తెలిసిందే. పోలీసులు ఐదు రోజులపాటు ఈ రోడ్డు ప్రమాదం విషయాన్ని - మిగతా3లో



## పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు

- కీలక బిల్లు ఆమోదం కోసమేనా? తెర వెనక ఏం జరుగుతోంది?
- ఆగస్టు 13న నిరవధికంగా వాయిదా పడిన ఉభయ సభలు
- పది రోజులు గడిచినా జారీ కాని ప్రొరోగ్ ఉత్తర్వులు
- మహిళా రిజర్వేషన్ అమలుకు కేంద్రం కసరత్తు చేస్తున్నట్లు చర్చ

## అధిష్ఠానం వద్దకు 'కొండా' పంచాయితీ

- సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకోనున్న ముందు రోజే ఆమె ఏఐసీసీ అధ్యక్షుడితో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం
- అన్ని విషయాలపై వివరణ
- దాదాపు 15 నిమిషాలపాటు ఇద్దరి భేటీ
- సీఎం వచ్చాక మాట్లాడుదామని, మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్‌లతో క్షుణ్ణంగా చర్చించాక ఏం చేయాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని ఖర్గే చెప్పినట్లు సమాచారం.



హైదరాబాద్

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ఎపిసోడ్ అధికారికంగా కాంగ్రెస్ అధిష్టానం వద్దకు చేరింది. ఆదివా రం మధ్యాహ్నం ఆమె బెంగళూరుకు వెళ్లి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. దాదాపు 15 నిమిషాలపాటు ఇద్దరి భేటీ జరిగిందని సమాచారం. అయితే బెంగళూరుకు వెళ్లి ఖర్గేను కలిసిన విషయంలో మంత్రి సురేఖ గోప్యత పాటించడం.. సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ చేరుకోనున్న ముందు రోజే ఆమె ఏఐసీసీ అధ్యక్షుడితో సమావేశం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఖర్గేను కలిసిన సందర్భంగా మంత్రి సురేఖ రాష్ట్రంలో జరుగుతున్న అన్ని - మిగతా3లో

## మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం!

- కేంద్రం హామీలపై సీజేపీ కీలక భేటీ
- కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై సోమవారం సీజేపీ సమీక్ష
- ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదని ఆరోపణ



మహాన్ న్యూస్

# రోస్టర్ విధానం రద్దు చేయాలి.. రిజర్వేషన్లు పునఃసవరించాలి

**దుబ్బాకలో 'హలో మాల.. చలో దుబ్బాక' కార్యక్రమం**

**ఈ నెల 31న సెక్రటేరియట్ ముట్టడికి భారీగా తరలిరావాలని పిలుపు**

**మహాన్ న్యూస్,, దుబ్బాక, ఆగస్టు 23:** దుబ్బాక, ఆగస్టు 23: రోస్టర్ విధానాన్ని రద్దు చేసి, రిజర్వేషన్లను పునఃసవరించాలని డిమాండ్ చేస్తూ జాతీయ మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గం ఆధ్వర్యంలో 'హలో మాల.. చలో దుబ్బాక' కార్యక్రమాన్ని నిర్వహించారు. దుబ్బాక పట్టణంలోని పోచమ్మ ఆలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం జరుగుతోందని, సామాజిక న్యాయం జరిగేలా రిజర్వేషన్లను పునఃసవరించాలని డిమాండ్ చేశారు. రోస్టర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సెక్రెటేరియట్ ముట్టడికి పిలుపు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు తెలిపారు. ఈ నెల 31న నిర్వహించనున్న రాష్ట్ర సెక్రెటేరియట్ ముట్టడి కార్యక్రమానికి మాలలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్,మాల మహానాడు రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు ర్యాకం శ్రీరాములు,సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు,మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు, జర్నలిస్ట్ కాల్వ లింగం,అస రాజశేఖర్,దుబ్బాక మున్సిపల్ వైస్ చెర్ పర్సన్ అస సులోచన స్వామి,14వ



వార్డు కౌన్సిలర్ తునికి సురేష్,మాల మహానాడు ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు,చికోడ్ మాజీ సర్పంచ్ తౌడా శ్రీనివాస్,బిట్ల యాదగిరి కళాకారుల బృందం,దుబ్బాక నియోజకవర్గం మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్...




పెన్ను పట్టిన, వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్నలిస్ట్ లిస్టులే.!!సుప్రీం కోర్ట్ ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు,అక్రమ సంపాదన దందాలు చేసే వారు,వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరావు:సుప్రీం కోర్ట్ శాటిలైట్ ఛానెల్స్,యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్,ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని,వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై,అట్టి పోలీస్ లపై వేట తప్పదు:సుప్రీం కోర్ట్.???? జైహింద్ ????

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహన రావు గారు



కంచికచర్ల పట్టణంలోని ఓసి క్లబ్ ఫంక్షన్ హాల్ నందు వెల్లంకి రామారావు గారి కుమారుడు వివాహ వేడుకలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాబోయే వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహన రావు గారు.



నందిగామ పట్టణం ఆర్కే ప్లాజా ఫంక్షన్ హాల్ లో కాంద్రపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండా కృష్ణా రెడ్డి గారి మేనకోడలు నిశ్చితార్థ వేడుక కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన రావు గారు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహన రావు గారు



చందర్లపాడు మండలం కాంద్రపాడు గ్రామంలో గొటిక శ్రీనివాస్ రెడ్డి గారి కుమార్తెల నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు పార్టీ నాయకులతో కలసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిత్రపటం లోని నాయకులు శ్రీ కొలను హనుమంత రెడ్డి, మైసి గారి శ్రీనివాస్ కాంగ్రెస్.




**మేడ్చల్ విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్ మహాన్ న్యూస్ ఆగస్టు 23.** ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నవారు ఇల్లు టవర్స్ లాటరీ సిస్టం ద్వారా 27వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రిలీజ్ చేయబడును కావున నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని నాయకులు బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్ పేపర్ ప్రకటనకు తెలియజేశారు.

## 99 లక్షల 50వేల రూపాయలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన( గాజులరామారం డివిజన్ లో) మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.



**మేడ్చల్ విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్ ఆగస్టు 23.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ఆదివారం రోజున గాజులరామారం డివిజన్లో పలు బస్తీల సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అవి బాలాజీ లేఔట్ కి 14 లక్షలు, ఓ క్షిత ఏం లేవుకి 40 లక్షల 50వేల రూపాయలు, వీనస్ ఏం క్లేవ్ కి 45 లక్షల రూపాయల్ల చొప్పున మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి నియోజకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీశైలం గౌడ్ ను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ బుచ్చిరెడ్డి డివిజన్ అధ్యక్షులు అంజనేయులు స్థానిక నాయకులు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కృషిచేసిన శ్రీశైలం గౌడు కు కృతజ్ఞతలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ రాజ్ కుమార్



సంక్షేమ పథకలు అమలులో దేశంలో రాష్ట్రం దూసుకెళ్తుంది జహీరాబాద్. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సహకారం అందిస్తుందని, ప్రతి ఒక్కరికీ సొంత ఇళ్ళు ఉండాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని సర్పంచ్ రాజ్ కుమార్ అన్నారు. నేడు ఉదయం కోహిర్ మండలంలోని మనియర్ పల్లి గ్రామంలో నూతనంగా మంజూరైనా ఇందిరమ్మ ఇంటి పనులను టెంకాయ కొట్టి సర్పంచ్ రాజు ప్రారంభించారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## శ్రీ ఎల్లమ్మ పోచమ్మ అమ్మవారి లను దర్శించుకున్న రోడా మేస్త్రి నగర్ డివిజన్ నాయకులు కాంగ్రెస్.



**మహాను న్యూస్ ఆగస్టు 23 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** శ్రావణమాసం సందర్భంగా లెనిన్ నగర్ లోని నూతనంగా ప్రతిష్టించిన ఎల్లమ్మ పోచమ్మ విగ్రహ ల ప్రతిష్టాపన మహా ఉత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథిగా రోడా మేస్త్రి నగర్ డివిజన్ అధ్యక్షులు గుమస్తా మధుసూదన్ నగర్ అధ్యక్షులు రాజారెడ్డి పింగళి, శ్రీరామ్ నగర్ అధ్యక్షులు రఘు రెడ్డి, యువజన నాయకులు సాయి, సీనియర్ నాయకులు ఉప్పు నరసయ్య, ఆలయ కమిటీ సభ్యులు లెనిన్ నగర్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, మహిళా నాయకురాలు, పొదుపు మహిళా సంఘాల వారు, తదితరులు పాల్గొన్నారు.

## నాగులంచ అనంతలక్ష్మి గారికి నివాళి అర్పించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



కంచికచర్ల పట్టణం పరిటాల గ్రామం లో పెద్దలు నాగులంచ అనంతలక్ష్మి గారి దశదిన కర్మ కార్యక్రమం లో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి పాల్గోని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.
అనంతరం వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు..

## కల్వకోల్ గ్రామంలో కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి ప్రభుత్వం ఆదుకోవాలంటూ విజ్ఞప్తి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం ఆగష్టు 23** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామనికి చెందిన.. ఆరడి చిన్న శంకరయ్య జీవన ఉపాధి గొర్రెలు కాస్తూ ఉండే అతను... ఆదివారం గొర్రెల లోపలికి వెళ్లి వీధి కుక్కల దాడిలో.. 20 గొర్రెలు మృతి చెందడం జరిగింది పూర్తిగా కుటుంబం జీవన ఉపాధి వాటిపై ఉండడం వలన కుటుంబం ఒక్కసారిగా ఆందోళనకు గురి కావడం జరిగింది.. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్.. బక్కని లక్ష్మమ్మ స్పందించి వెంటనే ఆరడి చిన్న శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు అలాగే కుటుంబ సభ్యులు సైతం.. ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.. ఎమ్మార్పీఎస్ బక్కని రవి మాదిగ మాట్లాడుతూ.. కుటుంబం జీవనోపాధి గొర్రెలపై ఉండటం వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి చెందడం బాధాకరం అంటూ.. వెంటనే ప్రభుత్వం స్పందించి.. ఆరడి చిన్న శంకరయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని తెలియజేశారు

మహాన్ న్యూస్

# ఆత్మగౌరవ పోరాటానికి తెలంగాణ బ్రాహ్మణ సమాజం సిద్ధం

**: ఆగస్టు 25న ధర్నా చౌక్‌లో 'మహా దీక్ష' హైదరాబాద్:** తెలంగాణ బ్రాహ్మణ సమాజం తమ ఆత్మగౌరవ పరిరక్షణకు, హక్కుల సాధనకు సమరశంఖం పూరించింది. 'తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక', 'తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక'ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25 (మంగళవారం) నాడు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వేదికగా ఉదయం 10:00 గంటల నుండి "తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ దీక్ష" పేరిట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించాయి. ఉద్యమకారులకు దక్కని తగిన గుర్తింపు 1,200 మందికి పైగా అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్ర సాధనలో బ్రాహ్మణ ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని నేతలు గుర్తుచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ కేంద్రంగా, ప్రొఫెసర్ చుక్కా రామయ్య ఆశీస్సులతో సాగిన ఈ పోరాట స్వరం నేటికీ తగిన గుర్తింపు పొందలేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం దాటినా తమ ఆకాంక్షలు నెరవేరకపోగా, వలసవాదుల పెత్తనం ఇంకా కొనసాగుతోందని ఆరోపించారు. సంక్షేమ పరిషత్ నియామకాలపై ఆగ్రహం 'తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్' ప్రధాన బాధ్యతల్లో సీమాంధ్ర మూలాలున్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడంపై ఐక్యవేదిక తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. తెలంగాణ మట్టి బిడ్డలైన ఉద్యమకారులను పక్కనబెట్టి బయటి వ్యక్తులకు పదవులు కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండించింది. అనుచిత వ్యాఖ్యలు -- బెదిరింపులపై నిరసన ఇటీవల జరిగిన ఓ అంతర్గత సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ ఉద్యమకారులను ఉద్దేశించి అవమానకర రీతిలో మాట్లాడారని, "నేను పదవి వదిలేస్తే నెల రోజుల్లో ఉద్యమకారుల అంతు చూస్తాను" అని బహిరంగంగా బెదిరింపులకు దిగారని నేతలు మండిపడ్డారు. సామాజిక సామరస్య పరిరక్షణే ధ్యేయం సదరు నాయకుడు కుల దురహంకారంతో ప్రసంగిస్తూ దళిత, బహుజన వర్గాల మహిళలను తీవ్రంగా అవమానించారని ఆరోపించారు. బమ్మెర పోతన, కాళోజీ, వట్టికోట అల్వార్ స్వామి, దాశరథి, బుర్గుల రామకృష్ణారావు నుండి పి.వి. నరసింహారావు వరకు తెలంగాణ బ్రాహ్మణ సమాజం ఎప్పుడూ బహుజన వర్గాలతో ఐక్యంగా, సామరస్యంతో జీవించిందని గుర్తుచేశారు. ప్రాంతీయ అహంకారంతో కుల విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని నిరసిస్తూ ఈ ఆత్మగౌరవ



దీక్ష చేపడుతున్నట్లు ప్రతినిధులు స్పష్టం చేశారు. సమాచార సేకరణ: డాక్టర్ జితేందర్ రావు తనుగుల (సీనియర్ జర్నలిస్ట్)

# సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం

గీత కార్మికుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం 'మా జనాభా -- మా వాటా" కోసం మోకుదెబ్బ పోరాటం మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ వరంగల్,: . సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనకు రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపట్టక తప్పదని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలోని పోచమ్మ మైదాన్ లోని వరంగల్ ఫంక్షన్ హల్ లో మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం జరిగింది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన నర్సాగౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గౌడ జన హక్కుల పోరాట సమితి--మోకుదెబ్బ దేశవ్యాప్తంగా గౌడ సమాజ హక్కులు, గీత కార్మికుల సంక్షేమం, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన మరియు సముచిత రాజకీయ ప్రాతినిధ్యం కోసం సంఘటిత ఉద్యమాన్ని నిర్మిస్తుందని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ తెలిపారు. .మోకుదెబ్బ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌ను కేవలం జయంతి రోజున స్మరించుకోవడం కాకుండా, ఆయన చూపిన స్వాభిమానం, సమానత్వం, అణగారిన వర్గాల ఐక్యత, ప్రజల సాధికారత అనే విలువలను నేటి ఉద్యమానికి ప్రాతిపదికగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. గీత కార్మికుల సమస్యలకు తక్షణ పరిష్కారం ఏజెన్సీ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న టిసిఎస్, టిఎఫ్టి లైసెన్సులను తక్షణమే మంజూరు చేయాలని అమరవేణి నర్సా గౌడ్ డిమాండ్ చేశారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లోపు లైసెన్సులు మంజూరు చేసే విధానం అమలు చేయాలని, సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన అర్హులైన గీత కార్మికులకు పెన్షన్, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా, బీమా, కుటుంబ పెన్షన్, గాయపడిన వారికి ఉచిత వైద్యం మరియు వికలాంగ పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత వృత్తికి ప్రభుత్వ రక్షణ కావాలి కల్లుగీత వృత్తి వేలాది కుటుంబాలకు జీవనాధారమని, ఈ వృత్తిని రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు. గీత కార్మికులకు ఆధునిక భద్రతా పరికరాలు, క్లైంబింగ్ కిట్లు, ఆరోగ్య బీమా అందించాలని, నీరా పరిశ్రమను అభివృద్ధి చేసి గౌడ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తాటి, ఈత తదితర వనరులను అభివృద్ధి చేసి, గీత కార్మికుల ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే విధానాలను ప్రభుత్వం తీసుకురావాలని అన్నారు. "మా గౌడ జనాభా -- మా వాటా" సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో "మా జనాభా -- మా వాటా" అనే నినాదాన్ని బహుజన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అమరవేణి నర్సా గౌడ్ పిలుపునిచ్చారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక వనరులు మరియు నిర్ణయాధికారంలో గౌడలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు తదితర అణగారిన వర్గాలకు న్యాయమైన భాగస్వామ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 33 జిల్లాల్లో మోకుదెబ్బను బలోపేతం చేయాలి తెలంగాణలోని 33 జిల్లాల్లో మోకుదెబ్బ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాలని జాతీయ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు, మండల--జిల్లా కమిటీల క్రియాశీలత, జిల్లా ఇన్‌చార్జిల ద్వారా నిరంతర పర్యవేక్షణ, నెలవారీ సమీక్షలు, జిల్లా సమస్యలపై రాష్ట్ర కమిటీకి నివేదికలు అందించే విధానాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ప్రతి సమస్యపై ఉద్యమ కార్యాచరణ.. ప్రతి సమస్యకు డిమాండ్ -- బాధ్యత -- గడువు -- కార్యాచరణ అనే విధానంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు. ముందుగా అధికారులకు స్థాయి కార్యక్రమాలు నిర్వహించి, సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్రస్థాయిలో శాంతియుత, ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ ఉద్యమాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పాపన్న ఆశయమే మోకుదెబ్బ లక్ష్యం. "పాపన్న మహారాజ్‌కు జై కొట్టడం మాత్రమే కాదు --- ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి." "స్వాభిమానం కోసం పాపన్న పోరాడాడు --- హక్కుల కోసం మోకుదెబ్బ పోరాడుతుంది అని



నర్సాగౌడ్ తెలిపారు. గౌడ సమాజం మరియు బహుజన వర్గాలు ఐక్యంగా నిలబడి తమ హక్కులను సాధించుకోవాలని, యువత ఉద్యమంలో కీలక పాత్ర పోషించాలని అమరవేణి నర్సా గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ సెక్రటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్, జాతీయ నాయకులు దోమ్మటి రమేష్ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజు గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి, హైకోర్టు అడ్వకేట్ బాలసాని సురేష్ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సన్న గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జువ్వాజీ అనిల్ గౌడ్, జాతీయ ప్రచార కార్యదర్శి గుల్లపల్లి ఉమేందర్ గౌడ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శులు గౌడిశాల సదానందం గౌడ్, మార్క శంకర్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బుచ్చంగారి కిషన్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోశాల వెంకన్న గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కందుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు వెన్నెల రవి గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్ గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు తోటకూరి రాందాస్ గౌడ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పచమల్ల స్వామి గౌడ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు కోటగిరి అరుణ్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నాగభూషణ్ గౌడ్ , రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు చీరమల్ల పరుశురామ్ గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజు గౌడ్, వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్స్ బూర హేమచంద్ గౌడ్, పంజాల వెంకట్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మాచర్ల దేవేందర్ గౌడ్ వివిధ జిల్లాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# అన్నా మని గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ

ఈరోజు అన్న మణి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఈరోజు అన్న మణి గారి జయంతి భారతీయ అంతరిక్ష శాస్త్రజ్ఞురాలు అన్న మనీ గారి జననము 23 ఆగస్టు 1918 రోజున మరణము 16 ఆగస్టు 21 రోజున భారతదేశానికి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త వాతావరణ శాస్త్రవేత్త పూణేలోని భారత వాతావరణ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా జనరల్ గా పదవీ విరమణ చేసిన ఈమె క్రియాశీలకంగా ఉన్న రోజుల్లో రామన్ అనుసంధాన సంస్థానంలో విసిటింగ్ ప్రొఫెసర్ గా కూడా పనిచేశారు ఈమె వాతావరణ పరికరాల అభివృద్ధిపై విశేష కృషి చేయడంతో పాటు సౌరశక్తి పవనశక్తి ఓజోన్ పొరలపై అనేక పరిశోధనలు చేసి ఎన్నో పరిశోధన పత్రాలను ప్రచురించారు 23 ఆగస్టు 1918 ట్రావన్కోర్ కేరళ రాష్ట్రం భారతదేశంలో మరణము 16 ఆగస్టు 2001 వయస్సు 82 సంవత్సరములు మరణ స్థలము తిరువనంతపురం కేరళ రాష్ట్రం జాతీయత భారతీయులు రంగములు వాతావరణ శాస్త్రం భౌతిక శాస్త్రవేత్త వృత్తి సంస్థలు భారత వాతావరణ శాఖ పూణే ప్రారంభ జీవితం అన్నామని ట్రాన్స్కో గల వీరు మేడలో జన్మించినారు ఆమె తండ్రి ఒక సివిల్ ఇంజనీర్ గా పని చేసినారు ఆమె తన కుటుంబంలో గల ఎనిమిది మంది సహోదరి సహోదరులను ఏడవవారు ఆమె బాల్యంలో జ్ఞాన కృష్ణ గలది ఈమె వైకుం సత్యాగ్రహం నిర్వహించే సమయంలో మహాత్మా గాంధీ చే ఆకట్టుకుంది ఈమె జాతీయ ఉద్యమంలో గాంధీచే ప్రభావితురాలు అయినది ఆమె ఖాదీ దుస్తులు ధరించేది ఆమె వైద్యం కొనసాగించాలని కోరుకుంది కానీ ఆమె భౌతిక శాస్త్రం పై గల మక్కువతో ఆ రంగంలో ఉండడానికి ఇష్టపడ్డారు 1939లో ఆమె మద్రాసులో గల ప్రెసి డెన్సి కాలేజీలో పట్టబద్రురాలు అయ్యారు ఈమె బిఎస్సి ఆనర్స్ డిగ్రీని భౌతిక రసాయన శాస్త్రాలలో డిగ్రీని పొందారు ప్రెసి డెన్సి కాలేజీ నుండి పట్టబద్రు రాలైన తరువాత ఆమె సివి రామన్ వద్ద పనిచేశారు ఇచ్చట రోహి వజ్రం యొక్క దృశ్య ధర్మాలను పరిశోధించారు ఆమె ఐదు పరిశోధన పత్రాలను రచించింది కానీ ఈమె భౌతిక శాస్త్రంలో మాస్టర్ డిగ్రీ చేయని కారణంగా పీహెచ్డీ పొందలేకపోయింది అప్పుడు ఆమె భౌతిక శాస్త్రం అధ్యయనం చేయుటకు బ్రిటన్ వెళ్ళింది కానీ దానిని ఆపివేసి లండన్ అందుగల ఇంపీరియల్ కాలేజీలో వాతావరణ రంగానికి చెందిన పరికరాలపై పరిశోధనలు కొనసాగించారు ఆమె భారతదేశానికి వచ్చిన తర్వాత పూణేలో గల వాతావరణ శాఖలో



చేరారు ఆమె వాతావరణ రంగంలో వివిధ పరికరాలపై విశేష పరిశోధన చేసి పత్రం ప్రచురించారు ఆమె 1976లో భారత మెటరాలిజికల్ డిపార్ట్మెంట్ నుండి డిప్యూటీ డైరెక్టర్ గా జనరల్ గా పదవీ విరమణ పొందారు ఆమె 1980లో హ్యాండ్ బుక్ ఫర్ సోలార్ రేడియేషన్ డాటా ఫర్ ఇండియా 1981లో సోలార్ రేడియేషన్ అవర్ ఇండియా అనే పుస్తకాలను రాశారు ఈమె కె ఆర్ రామనాథన్ మెడల్ను 1987లో గెలుపొందారు, 1994 నుండి ఆమెకు గుండెపోటుతో బాధపడి ఆగస్టు 16 2001న తిరునంతపురంలో మరణించినారు ఈరోజు అన్న మణి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ సంతాపం ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి సదా మీ సేవలో కర్నాటి

## ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎ. రాంబాబు

జిల్లా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా..



**మహా న్, న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి23, ఆగస్టు జోగిపేట--** తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. సికింద్రాబాద్ బోయిగూడలోని ముదిరాజ్ భవన్‌లో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సంఘం వ్యవస్థాపకులు నీలకంఠం ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం పాల్గొంది. ఈ సందర్భంగా సంఘాన్ని జిల్లాల వారీగా విస్తరించే క్రమంలో వివిధ జిల్లాలకు కన్వీనర్లను ఏకగ్రీవంగా నియమించారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా జోగిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎ. రాంబాబు ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా నియమించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు. త్వరలోనే సంగారెడ్డి జిల్లాకు తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని రాంబాబు వెల్లడించారు. జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులందరినీ సంఘం పరిధిలోకి తీసుకువచ్చి, వారి సమస్యలపై సమిష్టిగా పోరాడేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

## ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

: కేఎల్ఆర్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం ఆగస్టు 23** కందుకూరు: పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది కేవలం ఒక కల మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక అని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్) అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొలన్‌గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లను కెఎల్ఆర్ ప్రారంభించారు. నూతన గృహాల ప్రారంభోత్సవం సందర్భంగా లబ్ధిదారుల కుటుంబాల్లో నెలకొన్న ఆనందాన్ని చూసి ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక గొప్ప భరోసాగా నిలుస్తోందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి సహాయం అందిస్తోందన్నారు. పేదల సొంత ఇంటి కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన ఉద్దేశమని కేఎల్ఆర్ పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకం ద్వారా న్యాయం జరిగేలా చూడాలని, ఎలాంటి రాజకీయాలు, వివక్షలకు తావులేకుండా నిజమైన అర్హులకు సంక్షేమ పథకాల ఫలాలు అందాలని అన్నారు. "ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు... ఒక కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై నమ్మకం" అని కెఎల్ఆర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో పెరిగే పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్లలో కనిపిస్తున్న ఆనందమే ఈ పథకం విజయానికి నిదర్శనమని కెఎల్ఆర్ అన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేఎల్ఆర్ కు లబ్ధిదారుల కృతజ్ఞతలు కొలన్‌గూడ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గోరిబీ, పర్వీన్, మానస, పోచమ్మ, పద్మ తదితరులు తమకు సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేఎల్ఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాలకు సొంత గూడు లభించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, దేవాలయ కమిటీ డైరెక్టర్లు, డివిజన్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ భాగ్యలతలో భీష్మ ప్లే ఇంటర్నేషనల్ స్కూల్ గ్రాండ్ ఓపెనింగ్‌లిలి

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తొలి అడుగు..



**మహాన్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్(రాజ్ నాయక్ ), ఆగస్టు 23** హైదరాబాద్‌లోని హయత్ నగర్ భాగ్యలతలో నూతనంగా ఏర్పాటు చేసిన భీష్మ ప్లే ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యారంగ ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చిన్నారులలో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సామాజిక నైపుణ్యాలు పెంపొందించేలా ప్లే స్కూల్‌ను ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆటలతో పాటు విద్యాబోధన, కథలు, పాటలు, యాక్టివిటీస్ ద్వారా పిల్లలకు ఆనందదాయకమైన వాతావరణంలో ప్రాథమిక విద్య అందించనున్నట్లు చెప్పారు. చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు మరియు సిబ్బందితో సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి ఈ ప్లే స్కూల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ నిర్వాహకులు మాట్లాడుతూ.. "ప్రతి చిన్నారి ప్రతిభను గుర్తించి, ప్రేమతో కూడిన వాతావరణంలో వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే మా లక్ష్యం" అని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమం చిన్నారుల ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా సాగింది.

మహాన్ న్యూస్

# బలరాం జాకర్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

బలరాం జాకర్ భారత దేశ రాజకీయ నాయకుడు ఈరోజు వీరి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం బలరాం జాకర్ గారి జననము 23 ఆగస్టు 1923 రోజున జననము మరణము, 3 ఫిబ్రవరి 2016 భారతదేశ రాజకీయ నాయకులు పార్లమెంట్ సభ్యులు మధ్యప్రదేశ్ గవర్నర్గా తన సేవలు అందించారు, 8 వా లోక్సభ స్పీకర్ పదవీకాలం 22 జనవరి 1980 నుండి 27 జనవరి 1989 వరకు 23వ మధ్యప్రదేశ్ గవర్నర్ పదవీకాలం 30 జూన్ 2004 నుండి 29 జూన్ 2019 వరకు వ్యక్తిగత వివరాలు 23 ఆగస్టు 1923 రోజున పంచ్ కోసి అబ్బోహర్ పంజా రాష్ట్రం భారతదేశం మరణము, 3 ఫిబ్రవరి 2016 వయస్సు 92 సంవత్సరంలో మరణ స్థలము న్యూఢిల్లీ భారతదేశం జాతీయత భారతీయుడు బాల్యం జీవితం విద్య బలరాం జాకర్ పంజాబ్ రాష్ట్రంలోని పజిల్ కా జిల్లాలో పంకోసి గ్రామంలో 23 ఆగస్టు 1923 రోజున జన్మించినాడు ఆయన తల్లిదండ్రులు పటో దేవి జక్కర్ చౌదరి రాజారాం జక్కర్ ఆయన కుమారుడు సజ్జన్ కుమార్ పంజాబ్ రాష్ట్ర మాజీ మంత్రిగా ను చిన్న కుమారుడు సునీల్ జక్కర్ మార్చ్ 2012న పంజాబ్ కు ప్రతిపక్ష నాయకునిగా ఉన్నారు. ఆయన ప్రాథమిక విద్యను గ్రామోదన్ విద్యాపీట్ సంఘర్యాలు స్వామి కేశవానంద జి వద్ద నేర్చుకున్నారు ఆయన కేశవానంద జీ కు ప్రియమైన శిష్యునిగా ఉండేవారు ఆయన సంస్కృత భాషలో డిగ్రీని లాహోర్లోని ఫార్మ క్రిస్టియన్ కళాశాలలో 1945లో చేశారు ఆయన ఆంగ్లం పంజాబీ ఉర్దూ సంస్కృతం హిందీ భాషలలో ప్రాథమిక సంపాదించాడు రాజకీయ జీవితం ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1972లో తొలిసారిగా పంజాబ్ అసెంబ్లీ కి ఎన్నికయ్యారు 1977లో ప్రతిపక్ష నేతగా పనిచేశాడు 1980 స్థానం నుంచి ఎంపీగా గెలుపొంది స్పీకర్ పదవిని అలంకరించారు 1984లో రెండోసారి ఎంపీగా గెలిచాడు ఎనిమిదవ లోక్ సభకు స్పీకర్గా వ్యవహరించిన జక్కర్ ఆ నేస్లు ఆ పదవిలో కొనసాగిన తొలి వ్యక్తి ఆయన 1980 నుండి 1989 వరకు స్పీకర్గా సేవలు అందించినారు ఆయన పార్లమెంటు గ్రంథాలయం అధ్యయనం డాక్యుమెంటేషన్ సమాచార సేవలను పార్లమెంటు సభ్యుల జ్ఞానాన్ని పెంపొందించుట కోసం ప్రవేశపెట్టాడు ఆయన పార్లమెంట్ మ్యూజియాన్ని కూడా స్థాపించినారు ఆయన కామన్వెల్త్ పార్లమెంట్ ఇయర్ ఎగ్జిక్యూటివ్ ఫోరంనకు ఆసియా నుండి మొదటి చైర్మన్గా ఎన్నుకోబడ్డాడు ఆయన పీవీ నరసింహారావు మంత్రివర్గంలో వ్యవసాయ మంత్రిగా ఉన్నారు ఆయన 30 జూన్ 2004 నుండి 30 మే 2009 వరకు మధ్యప్రదేశ్ గవర్నర్గా ఉన్నాడు సామాజిక కార్యక్రమాలు ఆయన భారత కృషకు జీవితకాల అధ్యక్షులుగా ఉన్నారు ఆయన జలియన్వాలా మెమోరియల్ ట్రస్ట్ మేనేజ్మెంట్ పార్లమెంట్ అడ్మినిస్ట్రేషన్ అనే పుస్తకాన్ని రచించాడు ఆయన వ్యవసాయ ఉత్పత్తులు పెంచుటకు శాస్త్రీయ విధానాలను పరిచయం చేశాడు భారత రాష్ట్రపతి ఆయనను ఉద్యాన్ పండిత్ అవార్డును 1975లో ఆయన హార్టికల్చర్ కు చేసిన సేవలకు గాను ఇచ్చారు హర్యాన వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సార్ గురుకుల్ కాంగ్రి విశ్వవిద్యాలయం హరిద్వార్లో ఆయనకు డాక్టర్ ఆఫ్ సైన్స్ విద్యా మార్తాండా అని గౌరవ డిగ్రీలను ప్రధానం చేశారు ఈరోజు బలరాం జాకర్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేషన్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి సదా మీ సేవలో కర్నాటి

బలరామ్ జాఖర్



8వ లోక్‌సభ స్పీకరు

# ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న ఆశుతోష్ శర్మ గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్

అశుతోష్ శర్మ గారి జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం రసాయన శాస్త్ర సాంకేతిక నిపుణుడు జననము 22 ఆగస్టు 1961 రోజున కాన్పూర్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఇనిస్ట్యూట్ ప్రొఫెసర్ సి వి శేషాద్రి చైర్ ప్రొఫెసర్ అతను సాఫ్ట్ నానో ఫ్యాబ్రికేషన్ పై డిఎస్పి యూనిట్ ఆఫ్ ఎక్సలెన్స్ వ్యవస్థాపక సమన్వయకర్త ఐఐటి కాన్పూర్ లోని సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చైర్మన్ కొల్లాయిడ్స్ పలుచని ఫిలిం ఇంటర్ఫేస్ లు సంశ్లేషణ నమూనా క్రియ సమీకరించబడిన నానో నిర్మాణాల కల్పన అనువర్తనంలో ఆయన చేసిన మార్గదర్శక పరిశోధనలకు ఆయన బాగా ప్రసిద్ధి చెందారు జననము 22 ఆగస్టు 1961 వయస్సు 65 సంవత్సరములు జన్మస్థలము అజ్మీర్ రాజస్థాన్ భారతదేశం రంగంలో రసాయన ఇంజనీరింగ్ నానో టెక్నాలజీ వృత్తి సంస్థలు ఐఐటి కాన్పూర్ చదువుకున్న సంస్థలు, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్, పెన్సి లివేనియా స్టేట్ యూనివర్సిటీ యూనివర్సిటీ ఏట్ బఫెలో పరిశోధన సలహాదారులు హెలి రొక్యం స్టైన్ ముఖ్య పురస్కారాలు, 2025 పద్మశ్రీ, 2017 హెచ్.కే ఫిరోధియా అవార్డు, 2010 ఇన్ఫోసిస్ ప్రైస్, 2008 టాసు ప్రైస్, బేసిల్ రీసెర్చ్ అవార్డ్, ఎస్ ఎస్ బట్ నాగర్ పురస్కారం, యూజీ సీజే బాబా అవార్డు, సయ్యద్ హుస్సేన్ జహీర్ మెడల్, అయ్యన్ ఎస్ ఏ మేఘనాథ్ సహా మెడల్, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ జీవిత సాఫల్య పురస్కారం, ప్రారంభ జీవితం అశుతోష్ శర్మ 1982లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఐఐటి కాన్పూర్ నుండి కెమికల్ ఇంజనీరింగ్ తన డిగ్రీని పొందాడు శర్మ 1984లో పెన్సిల్ వేనియా స్టేట్ యూనివర్సిటీ నుండి మాస్టర్స్ డిగ్రీ పట్టబద్ధుడు అయ్యాడు మూడు సంవత్సరాల తర్వాత బఫెలో విశ్వవిద్యాలయం నుండి కెమికల్ ఇంజనీరింగ్ లో పీహెచ్డీ పొందాడు అక్కడ అతను ప్రొఫెసర్ ఏలి రిక్వెస్ట్ ను కలిసి పనిచేశారు జీవిత విశేషాలు 2007 నుండి 2010 వరకు కెమికల్ ఇంజనీరింగ్ సైన్స్ సంపాదిక బోర్డు సభ్యుడుగా ఉన్నాడు దీనికి ముందు అతను అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ 2000 నుండి 2002 వరకు కెనడియన్ జనరల్ ఆఫ్ కెమికల్ ఇంజనీరింగ్ 2006 నుండి 2008 వరకు ఈ యొక్క సంపాదకీయ బోర్డులో పనిచేశాడు ఆ తరువాత 2011 నుండి 2013 వరకు ఆయన నానో మెటీరియల్స్ అండ్ ఎనర్జీ జర్నల్ సంపాదకీయ బోర్డులో పనిచేశాడు 2012 నుండి 2014 వరకు ఆయన జర్నల్ ఆఫ్ మైక్రో అండ్ నానో మ్యానుఫ్యాక్చరింగ్ లో అసోసియేట్ ఎడిటర్ గా పనిచేశాడు 2013 నుండి ఇప్పటివరకు అతను ఏ సి ఎస్ అప్లైడ్ మెటీరియల్స్ అండ్ ఇన్ఫర్మేషన్ జర్నల్ యొక్క అసోసియేటెడ్ ఎడిటర్ గా పని చేస్తూ ఉన్నాడు 2015 జనవరి 9న భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శిగా నియమితులైన ఆయన 2021 ఆగస్టు 31 వరకు అక్కడ పనిచేశారు 2023 నుండి 2025 వరకు ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు గౌరవ పురస్కారాలు, అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫర్ ది డెవలప్మెంట్ వరల్డ్ ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, ఇండియన్ నేషనల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్స్, నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఇండియా వంటి ప్రతిష్టాత్మక సంఘాలలో ఆయన ఎన్నికైన సభ్యుడు 2002లో, పలుచని ఫిలిమ్ లు, ఇతర అత్యంత పరిమితమైన నానో స్కేల్ వ్యవస్థల పరివర్తనను అర్థం చేసుకోవడానికి ఆయన చేసిన అసలు మార్గదర్శక కృషికి, ఇంజనీరింగ్ శాస్త్రాలలో శాంతి స్వరూప్ భట్నాగర్ అవాలు అందుకున్నారు, మరుసటి సంవత్సరం ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్స్ ఇంజనీరింగ్ ఆయనకు హెర్డిలియా అవార్డు ప్రధానం చేసింది, మళ్లీ 2007లో కాన్పూర్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి విశిష్టపూర్వ విద్యార్థి అవార్డు అందుకున్నారు, 2010 సంవత్సరంలో ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ అతనికి నానో స్కేల్ ఉపరితల నమూనా పరిణామం, అస్థిరత, సన్నని ద్రవ, ఘన చిత్రాల డైనమిక్స్, మృదువైన పదార్థం యొక్క విస్తృత రంగాలలో విధ్వాన్సుల శాస్త్రీయ రచనలకు ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్లో ఇన్ఫోసిస్ బహుమతిని ప్రధానం చేసింది, 2008 టీ డబ్ల్యూ ఏ ఎస్ బహుమతులు కూడా అందుకున్నాడు, 2017లో కొల్లాయిడ్లు ఫిలిం ఇన్ఫర్మేషన్ లు, సంశ్లేన మొదలైన వాటిపై తన మార్గదర్శక కృషికి హెచ్ కె ఫెరోడియా అవార్డు అందుకున్నాడు, భారత ప్రభుత్వం సైన్స్ పబ్లిక్ సర్వీసులకు చేసిన కృషికి గాను 2025లో భారతదేశపు నాల్గవ అత్యున్నత పౌర పురస్కారం పద్మశ్రీ అవార్డు గ్రహీత ఈరోజు శర్మ గారి పుట్టినరోజు సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మీరు మరిన్ని పుట్టినరోజు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి సదా మీ సేవలో కర్నాటి




# బెస్ట్ బడ్జెట్ సెకండ్ హ్యాండ్ కార్ల షోరూం ఉప్పల్ బాగాయత్ లో ఘనంగా ప్రారంభం

**మహాన్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ (రాజ్ నాయక్ ), ఆగస్టు 23** హైదరాబాద్: నాణ్యమైన సెకండ్ హ్యాండ్ బెస్ట్ బడ్జెట్ కార్లను అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన బెస్ట్ బడ్జెట్ సెకండ్ హ్యాండ్ కార్ల షోరూం ఘనంగా ప్రారంభమైంది. ఈ షోరూంలో వివిధ ప్రముఖ కంపెనీలకు చెందిన కార్లు, హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, ఎస్‌యూవీలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. వినియోగదారుల బడ్జెట్‌కు అనుగుణంగా కార్లను ఎంపిక చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్ల కొనుగోలుదారులకు ఫైనాన్స్ సదుపాయం, ఇన్సూరెన్స్, ఆర్‌సీ ట్రాన్స్‌ఫర్, ఎక్స్ఛేంజ్ వంటి సేవలను అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ప్రతి వాహనం కండిషన్, సర్వీస్ హిస్టరీ తదితర అంశాలను పరిశీలించి వినియోగదారులకు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ.. నాణ్యత, పారదర్శకత, వినియోగదారుల నమ్మకమే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి కస్టమర్‌కు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కారు కొనుగోలు చేయాలనుకునే వారు తమ షోరూంను సందర్శించి అందుబాటులో ఉన్న వాహనాలను



పరిశీలించి, తమకు అనుకూలమైన కారును ఎంపిక చేసుకోవాలని కోరారు.

## పండిత్ వినాయక్ నారాయణ పట్వర్ధన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం




ఈరోజు పండిత్ వినాయక నారాయణ పట్టు వర్ధన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పండిత్ వినాయక్ నారాయణ పట్వర్ధన్ గారి జననము 22 జులై 18 రోజున జన్మించినాడు మరణము 23 ఆగస్టు 1975 వయసు 77 సంవత్సరములు పూణే భారతదేశం జాతీయత భారతీయుడు ఇతర పేర్లు పండిత్ వినాయకరావు పట్వర్ధన్ ప్రారంభ జీవితం వినాయకరావు మేనమామ కేశవరావు కోరాట్కర్ ఇతని మొదటి సంగీత గురువు 1807 లో లాహోర్లోని గంధర్వ మహా విద్యాలయానికి వెళ్లి అక్కడ విష్ణు దిగంబరు పలుస్కర్ వద్ద విద్య అభ్యసించినాడు కెరీర్ వినాయక రావు ముంబై నాగపూర్ లాహోర్లతో సహా గంధర్వ మహా విద్యాలయంలోని వివిధ శాఖలలో బోధన నియమకాలను స్వీకరించాడు వినాయకరావు గాత్రం ప్రజలలో ప్రాచుర్యం పొందింది ముఖ్యంగా నటుడు గాయకుడు బాలగంగాధర దృష్టిని ఆకర్షించింది ఒకానొక సందర్భంలో గ్వాలియర్ అనుభవజ్ఞుడు రామకృష్ణ బువ్వ వాజే పూణేలోని గాయకులను ఒక సవాలు ఇస్తారు ఈ సవాలను స్వీకరించిన వినాయకరావు వాజే వద్ద సంక్షిప్త రాగాలను నేర్చుకున్నారు 1940 వా దశకంలో భీమ్సేన్ జోషి ఉపాధ్యాయుడు కోసం వెతుకుతున్న సమయంలో జలంధర్లో వినాయకరావును కలిశాడు సవాయి గంధర్వుని చూసి నేర్చుకోవాలని వినాయకరావు సలహా ఇచ్చాడు తరువాత పట్టువర్ధన్ మరాఠీ సంగీతంలో పాత్రలను స్వీకరించాడు సినిమాలకు పాడాలన్న గురువు సూచనను మన్నించిన వినాయక్ పూనే వెళ్లి గంధర్వ మహా విద్యాలయంలో సొంత శాఖను స్థాపించినారు చిన్న వయసులోనే సంగీతం నేర్చుకోవడానికి అంకితం కావాలని నిర్ణయించుకొని నాటకం సినిమా ఆకర్షణను నిర్మించాడు వినాయక రావు తన గురువు కుమారులు డివి పలుస్కర్ సునంద పట్నాయకులతో సహా సుప్రసిద్ధులైన శిష్యులకు శిక్షణ ఇచ్చాడు గాయకుడు వినాయకరావు పట్టువర్ధన్ గానం గ్వాలియర్ ఘరానా శైలి లక్షణమైన రాగాలకు సరళమైన సూటిగా ఉండే విధానాన్ని ప్రతిబింబించింది ఆయనకు ఇష్టమైన రాగాలు బహార్ ఆధాన సుల్తాని మల్హార్ జై జవంతి హమీర్ ఉన్నాయి చాలా ముఖ్యమైన మ్యూజిక్ ఫెస్టివల్లో ప్రదర్శనలు ఇచ్చాడు సంగీతంపై పాఠ్యపుస్తకాలను రచించిన ఆనాటి అతికొద్దమంది సంగీత విద్వాన్సులలో ఆయన ఒకరు వినాయక రావు తన ఏడు విభాగాల రాధా విజ్ఞాన్ ధారావాహికలు వివిధ రకాల ముఖ్యమైన అంశాలను వాటి వ్యాకరణాన్ని వివరించారు అతని కచేరీలు రికార్డింగ్లను అతని తోటి విద్యార్థి నారాయణరావు వ్యాస్ వినాయకరావుతో పాటు ఉండేవాడు ఈరోజు వినాయక రావు పట్వర్ధన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు కర్నాటి సదా మీ సేవలో కర్నాటి

## ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎ. రాంబాబు

జిల్లా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా..




**మహా న్, న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి23, ఆగస్టు జోగిపేట--** తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. సికింద్రాబాద్ బోయిగూడలోని ముదిరాజ్ భవన్‌లో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సంఘం వ్యవస్థాపకులు నీలకంఠం ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం పాల్గొంది. ఈ సందర్భంగా సంఘాన్ని జిల్లాల వారీగా విస్తరించే క్రమంలో వివిధ జిల్లాలకు కన్వీనర్లను ఏకగ్రీవంగా నియమించారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా జోగిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎ. రాంబాబు ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా నియమించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు. త్వరలోనే సంగారెడ్డి జిల్లాకు తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని రాంబాబు వెల్లడించారు. జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులందరినీ సంఘం పరిధిలోకి తీసుకువచ్చి, వారి సమస్యలపై సమిష్టిగా పోరాడేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

# టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర సమరయోధులు ఆంధ్ర రాష్ట్రం మొదటి ముఖ్యమంత్రి జననం 23వ ఆగస్టు 1872 రోజున మరణం 20 మే 1957 సుప్రసిద్ధ స్వాతంత్ర సమరయోధుడు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుని ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయ్యాడు 1940 నుండి 1950 దశకాల్లో ఆంధ్ర రాజకీయాలు ప్రముఖంగా వెలుపొందిన వ్యక్తులు ప్రకాశం ఒకడు ప్రత్యేక ఆంధ్ర ప్రదేశ్ సాధనలో నిర్ణయాక పాత్ర పోషించారు మద్రాసులో సైమన్ కమిషన్ కు వ్యతిరేకంగా ప్రదర్శనలో తుపాకీ కి ఎదురుగా గుండె నుంచి ఆంధ్ర కేసరి అని పేరుపొందిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి కాలం, 1 అక్టోబర్ 1953 నుండి 15 నవంబర్ 1954 వరకు వ్యక్తిగత వివరాలు జననము 23 ఆగస్టు 1872 మరణము 20 మే 1957 జీవిత భాగస్వామి హనుమాయమ్మ సంతానం ఇద్దరు కుమారులు టంగుటూరి హనుమంతు రావు తో సహా మొత్తం హిందూ బాల్యం టంగుటూరి ప్రకాశం 23 ఆగస్టు 1872 రోజున ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయుని పాలెం గ్రామంలో నియోజకవర్గమైన సుబ్బమ్మ గోపాలకృష్ణయ్య దంపతులకు జన్మించిన ఆరుగురు పిల్లల్లో ప్రకాశం ఒక్కడు అప్పటి గుంటూరు జిల్లాలోని టంగుటూరిలో వారి కుటుంబం వంశపారంపర్యంగా గ్రామ కరణం వృత్తిలో ఉండేది ఆయన ముత్తాత టంగుటూరులో కరణీకం చేస్తూ ఉండేవాడు ఆయనకు అప్ప స్వామి నరసరాజు అనే ఇద్దరు కుమారులు ఆయన ముత్తాత అనంతరం అప్ప స్వామి టంగుటూరిలో కరుణికం చేసే విధంగా ఆయన తమ్ముడు నరసరాజు టంగుటూరికి దగ్గర్లో ఉన్న వల్లూరులో కరణీకం చేసేటట్లు నిర్ణయించారు ఆయనే ప్రకాశం తాతగారు ఆయనకు నలుగురు కొడుకులు ఇద్దరు కుమార్తెలు వారిలో ఆఖరివాడైన భోపాలకృష్ణయ్యకు ప్రకాశం సంతానంగా జన్మించినాడు ఆయన 11 ఏటా తండ్రి మరణించడంతో పిల్లలు తీసుకుని తల్లి ఒంగోలు చేరింది ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు పూటకుల్ల వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక ప్రకాశం ధనికున్న ఇళ్లలో వారాలకు కుదిరాడు. వినవయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవాడు తెల్లగా అందంగా ఉండడంతో ఆడు అమ్మగా రెండు వేషాలు కూడా వేసేవాడు ఆటలు కూడా ఆయన చాలా చురుకుగా ఉండేవాడు క్రికెట్ చాలా చక్కగా తిరిగేవాడు చదువు వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది అల్లరి చిల్లరి సావసాల వల్ల నాటకాల వ్యాపకం వల్ల ప్రకాశానికి మెట్రిక్ ఉత్తీర్ణుడవుడం కష్టమయ్యింది మిషను పాఠశాల ఉపాధ్యాయుడన్న ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలువతో ప్రకాశం ఫీజు లేకుండా ఫ్రీ మెట్రిక్ లేషన్లో చదివాడు నాయుడు రాజమండ్రి నివాసం మారుస్తూ ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్లి అక్కడ ఎఫ్ ఏ లో చేర్పించాడు తర్వాత మద్రాస్ కు పంపించి న్యాయశాస్త్రం చదివించాడు ప్రకాశం 1890లో తన అక్క కూతురు అయిన హనుమాయమ్మను పెళ్లి చేసుకున్నాడు ఆ తరువాత కొద్ది కాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి 1894లో మళ్లీ రాజమండ్రి చేరాడు వృత్తిలో బాగా పేరు పుష్కలంగా సంపద సంపాదించాడు తన 35వ ఏట రాజమండ్రి సంఘానికి అధ్యక్షుడు అయ్యాడు ఇంగ్లాండ్లో విద్యాభ్యాసం అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేట్ లీడర్ కనుక పై స్థాయి న్యాయస్థానాలలో వాదించడానికి అర్హత లేదు బారిష్టర్ కు మాత్రమే ఆ యొక్క అర్హత ఉండేది ఒక మారు ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిష్టర్ ప్రకాశాన్ని కూడా బారిష్టర్ అవమని ప్రోత్సహించాడు ఆ సలహా నచ్చి ప్రకాశం 1804లో ఇంగ్లాండ్ వెళ్ళాడు వెళ్లే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం మాంసం పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించాడు దీక్షగా చదివి బారిష్టర్ అయ్యాడు అక్కడ భారతీయ సొసైటీలో చేరి దాదాభాయి నౌరోజీ బ్రిటిష్ పార్లమెంటుకు ఎన్నిక కావడానికి ప్రచారంలో పాలుపంచుకున్నాడు ఈ సమయంలో ప్రకాశానికి జాతీయ భావాలు సాంఘిక కార్యక్రమాలపై ఆసక్తి పెరిగాయి 1907 లో లండన్ లో ప్రశంసాపత్రంతో బారిష్టర్ కోర్స్ పూర్తి చేసుకుని భారతదేశ దేశం తిరిగి వచ్చాక ప్రకాశం మద్రాసు ఉన్నత న్యాయస్థానంలో ప్రాక్టీసు ప్రారంభించారు అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్థలు అందరూ ఆంగ్లేయులు లేదా తమిళ్లో పేరు పొందిన తెలుగు బారిష్టర్లలో ఈయనే ప్రథముడు ప్రకాశం పౌరాణిర జ్జాలన్నింటిని చేపట్టి వాడు ఈయన చేపట్టిన క్రిమినల్ కేసుల్లో ఆశ హత్య కేసు ఒక ప్రసిద్ధి చెందిన కేసు తిరునల్వేలిలోని కలెక్టర్గా పనిచేస్తున్న ఆష్ 1907 లో కాల్చి చంపబడ్డాడు ఈ సంఘటన బెంగాల్కు చెందిన జాతీయ వాదనేత పిప్పించంద్ర పాల్ ఆ ప్రాంతాన్ని పర్యటిస్తూ దేశభక్తిపై ఉత్తేజ పూరితమైన ప్రసంగాలు చేస్తున్న సమయంలో జరిగింది ప్రకాశం ఈ హత్య కేసులో ఒక ముద్దాయి తరపున వాదించి ఆయనకు స్వల్ప శిక్షపడేటట్లు చేశారు ప్రకాశం జిల్లా టైమ్స్ అని న్యాయవాద పత్రికకు కూడా సంపాదకత్వం వహించేవాడు అదే సంవత్సరం బ్రిటిష్ ప్రభుత్వం పాల్ ప్రసంగాలు రాజదోహాన్ని ముసగుల్ గా ఉద్రేకపూరితంగా ఉన్నవని భావించడం వలన ఇతరులు ముందుకు రావడానికి భయపడే సమయంలో ఈయన బిపిన్ చంద్రపాల్ ఇచ్చిన ప్రసంగాలకు హాజరయ్యేవాడు లక్నో వుడంబడిక తర్వాత ప్రకాశం కాంగ్రెస్ పార్టీ మీటింగ్లకు తరచుగా హాజరు కావడం ప్రారంభించారు 21 అక్టోబర్లో సత్యాగ్రహ ప్రతినపై సంతకం చేశారు 1921లో స్వాతంత్ర సమరంలో అడుగుపెట్టి వృత్తిని వదిలిపెట్టి నాటికి లక్షల్లో సంపాదించాడు ఆ యావదాస్తిని దేశ సేవకే ఖర్చు చేశాడు ప్రజాసేవలో లాభదాయకమైన న్యాయవాద వృత్తిని వదిలి ఇంగ్లీష్ తెలుగు తమిళ భాషలలో ఏకకాలంనా విడుదలవుతున్న స్వరాజ్య పత్రిక కోసం పాదకత్వం చేపట్టాడు ఈయన ఒక జాతీ పాఠశాలతో పాటు ఒక ఆది ఉత్పత్తి కేంద్రాన్ని కూడా నడిపారు 1921 డిసెంబర్లో జరిగిన అహ్మదాబాద్ సదస్సులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయినాడు ఏదైనా అలజడిగానే కల్లులం కానీ జరిగినప్పుడు ప్రజలను ఓదార్చేందుకు అక్కడ పర్యటించేవాడు ఈయన అకాలి సత్యాగ్రహం అప్పుడు పంజాబ్ ప్రాంతంలో హిందూ ముస్లిం ఘర్షణలు తలెత్తినప్పుడు ముల్తాన్ లోను పర్యటించాడు కేరళలో మైపుల తిరుగుబాటు సమయంలో బయటి ప్రాంతాల వారిపై నిషేధం విధించిన లెక్కచేయకుండా ఆ ప్రాంతాన్ని పర్యటించి పర్యావసరంగా ఊటీ లోనే తన ఆస్తిని ప్రభుత్వానికి కోల్పోయాడు 1922లో సహాయ నిరాకరణ దినోత్సవం సందర్భంగా గుంటూరులో 30 వేల మంది స్వచ్ఛందకులతో ఒక ప్రదర్శనను నిర్వహించారు శాసనసభకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన అక్కడ విఠల్ భాయ్ పటేల్ మదన్ మోహన్ మాలవ్య జిల్లా జీడి బిర్లా వంటి జాతీయ నాయకులు ప్రకాశం సహచరులు రాజకీయ జీవితం 1921లో ఆంధ్ర ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు 1921 అక్టోబర్ 29న స్వరాజ్య అనే దినపత్రికను ప్రారంభించాడు కొద్ది కాలంలోనే ఈ పత్రిక మంచి హాజరు ఉన్నది దీని తెలుగు తమిళ సంచికలకు ప్రజలు వేయబడ్డారు 1928లో మద్రాసులో సైమన్ కమిషన్ బహిష్కరణ కాల్చవలసిన సవాలు చేశాడు ఆయన ధైర్య సాహసాలకు మెచ్చి ప్రజలు ఆయనకు అందరికీ సరి అనే బిరుదులు ఇచ్చి గౌరవించాలి 1937లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు రాజాజీ మంత్రివర్గంలో ఆయన రెవెన్యూ మంత్రి అయ్యాడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చెప్పాడు 1946లో మద్రాస్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై 13 నెలల పాటు ఆ పదవిలో కొనసాగాడు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు సొంత పార్టీలోనే అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక పార్టీ నుండి బయటకు వచ్చి సొంతంగా ప్రజా పార్టీని స్థాపించాడు ఆంధ్ర కేసరి సైమన్ కమిషన్ను వెళ్లిన చోటల్లా నల్లజెండాలతో నిరసన




ప్రదర్శనలు స్వాగతం పలికాయి 1928 మార్చి 2న కమిషన్ ముంబైలో అడుగుపెట్టినప్పుడు పోలీసులు మద్రాసు వంటి సున్నిత ప్రదేశాలలో నిరసన ప్రదర్శనలను అనుమతించలేదు అయితే ప్యారిస్ కార్నర్ వద్ద మద్రాస్ హైకోర్టు సమీపంలో మూక విపరీతంగా పెరిగిపోయింది వాళ్ళు చల్లాచెదురుగా చేయటానికి పోలీసులు కాల్పులు జరిపారు పార్థసారథి అనే యువకుడు కార్పొరేట్ గురై అక్కడికక్కడే మరణించారు వారెవరినైనా కాల్చుతామని పోలీసు హెచ్చరించారు ఉంటే కాల్చమని వారిని సవాల్ చేశాడు 1935లో మరల దీన్ని పునరుద్ధరించడానికి విఫలయత్నాలు సాగాయి 1937లో కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ ఎన్నికలలో పోటీ చేసి ఇతర ప్రాంతాలతో పాటు మద్రాసు ప్రెసిడెన్సిలో కూడా అత్యధిక తెచ్చుకున్నది ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిగా ప్రకాశం ముందు ఉన్నప్పటికీ క్రియాశీల రాజకీయాలకు తిరిగి వచ్చిన రాజాజీ ముఖ్యమంత్రి అయ్యేందుకు అణువుగా కాంగ్రెస్ అధిష్టానం కోరిక మేరకు తప్పుకున్నాడు రాజాజీ మంత్రివర్గంలో ప్రకాశం రెవెన్యూ శాఖ మంత్రిగా పనిచేశాడు మంత్రిగా ఈయన చేసిన పనులలో ముఖ్యమైనది బ్రిటిష్ ప్రభుత్వము పాటించి జమీందాన్ని వ్యవస్థ వలన వ్యవసాయ రంగంలో జరుగుతున్న అవగాహతవకలకు పరిశీలించడానికి ఒక విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసి దానికి అధ్యక్షత వహించడం రెండవ ప్రపంచ యుద్ధం రావడంతో కాంగ్రెస్ మంత్రివర్గాలు యుద్ధంలో భారతదేశం పాల్గొనడం గురించి తమను సంప్రదించలేదని రాజీనామా చేశాడు 1941లో యుద్ధ ప్రయత్నాలకు వ్యతిరేకముగా వ్యక్తిగత సత్యాగ్రహం చేసిన ప్రముఖ దక్షిణ భారతదేశ నాయకులలో ప్రకాశం ప్రథముడు 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు ప్రకాశాన్ని అరెస్టు చేసి మూడు సంవత్సరాలు జైల్లో పెట్టారు 1945 లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు ప్రకాశాన్ని అరెస్టు చేసి మూడు సంవత్సరాలు జైల్లో పెట్టారు 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత ప్రజలకు చేరువ కావడానికి దక్షిణ భారతదేశమంతా పర్యటించారు 1946లో కాంగ్రెస్ పార్టీ తిరిగి మద్రాసు రెసిడెన్సీలో పోటీ చేసి గెలిచింది ఈ తరుణంలో 1946 ఏప్రిల్ 30వ తేదీన ప్రకాశం మద్రాసు ముఖ్యమంత్రిగా ఎన్నికైనాడు ఈయనతో పాటు తమిళ నాయకుడైన ఈ కామరాజ్ జాతీయ నాయకులైన గాంధీ నెహ్రూల అభ్యర్థి అయిన రాజాజీ ముఖ్యమంత్రి అవ్వటానికి వ్యతిరేకించారు అయితే పార్టీలోని వివిధ వర్గాల విభిన్న అభిమతాలకు అనుగుణంగా పనిచేయలేక ప్రకాశం ప్రభుత్వం కేవలం 13 నెలలకి మన కలిగింది ఈరోజు టంగుటూరి ప్రకాశం పంతులు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వ రం మీ అందరి వారు కర్నాటి సదా మీ సేవలో కర్నాటి

## పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు

పార్లమెంటు ఉభయసభలు నిరవధికంగా వాయిదాపడి 10రోజులు దాటినా వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ముగించలేదు.లో క్సభ, రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడి పది రోజులు గడిచినా, ఇప్పటివరకు సమావేశాల ప్రొరోగ్‌పై అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రపతి ఇంకా ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఇలా చేయడం వెనక కేంద్ర ప్రభుత్వ వ్యూహం ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు సంబంధిం చిన రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు మరోసారి ఊపందుకున్నాయి. పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా కావడం, 'ప్రొరోగ్' కావడం రెండూ వేర్వేరు. సభలను నిరవధికంగా వాయిదా వేయడాన్ని అడ్జర్న్‌మెంట్ సైన్ డై అంటారు. అయితే రాష్ట్రపతి అధికారికంగా సమావేశాన్ని ముగిస్తూ ప్రకటన జారీ చేసినప్పుడే ప్రొరోగేషన్ పూర్తవుతుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో పార్లమెంట్ సమావేశాలను పిలుస్తారు, ముగిస్తారు. సాధారణంగా ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లోనే ప్రొరోగేషన్ జరుగుతుంది. ఉదాహరణకు ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 18న ముగియగా, ఏప్రిల్ 20న ప్రొరోగేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ వర్షాకాల సమావేశాల విషయంలో మాత్రం పది రోజులు గడిచినా ఆ ఉత్తర్వులు జారీ కాలేదు.

### కీలక బిల్లుపై కేంద్రం వ్యూహమా?

ఈ ఆలస్యానికి కారణం ఏంటన్న దానిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేకపోయినా, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన చట్ట సవరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్‌ను అమల్లోకి తీసుకురావడానికి అవసరమైన రాజ్యాంగ సవరణను కేంద్రం ముందుకు తీసుకురావచ్చనే ప్రచారం జరుగుతోంది. మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం ఇప్పటికే ఆమోదం పొందింది. అయితే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని నిబంధనలు ఉన్నాయి. దీంతో డీలిమిటేషన్ అంశం కీలకంగా మారింది. బడ్జెట్ సమావేశాల సమయంలోనే దీనిపై చర్చ జరిగినప్పటికీ, అవసరమైన సంఖ్యాబలం సమకూరకపోవడంతో ప్రభుత్వం ముందుకు వెళ్లలేకపోయిందనే ప్రచారం జరిగింది.

### దక్షిణాది రాష్ట్రాల ఆందోళన


జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేపడితే, జనాభా నియంత్రణలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభలో తమ ప్రాతినిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని ఆయా రాష్ట్రాల రాజకీయ పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాల అభ్యంతరాలను పరిష్కరించేందుకు కేంద్రం ఒక ప్రత్యామ్నాయ ఫార్ములాపై కసరత్తు చేస్తోందనే చర్చ సాగుతోంది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మధ్య ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యను సమాన ప్రాతిపదికన సుమారు 50 శాతం పెంచే ప్రతిపాదనపై ఆలోచనలు జరుగుతున్నట్లు సమాచారం. అలా చేస్తే డీలిమిటేషన్ కారణంగా దక్షిణాది రాష్ట్రాల ప్రస్తుత ప్రాతినిధ్యం తగ్గకుండా, మొత్తం సీట్ల సంఖ్యను పెంచడం ద్వారా సమస్యను పరిష్కరించవచ్చని భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది.

### ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారా?

స్వాతంత్ర్య దినోత్సవం తర్వాత ప్రభుత్వం రాజ్యాంగ సవరణ బిల్లును ముందుకు తెచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు గతంలోనే వినిపించాయి. ఇప్పుడు వర్షాకాల సమావేశాల ప్రొరోగేషన్ ఆలస్యం కావడం ఈ చర్చలకు మరింత ఊతమిస్తోంది. అయితే ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ప్రత్యేక సమావేశం నిర్వహణపై అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ, అవసరమైన సంఖ్యాబలం సమీకరించి కీలక బిల్లును ఆమోదింపజేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## రామ్ దయల్ ముండా గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు రామ్ దయాల్ ముండా గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం, ఆర్ , డి, ముండా గారి జననము 23 ఆగస్టు 1939 రోజున జన్మించినాడు మరణము 30 సెప్టెంబర్ 2011 సంగీత వ్యాఖ్యత కళా రంగానికి చేసిన కృషికి గాను ఆయనకు 2010 సంవత్సరం పద్మశ్రీ పురస్కారం లభించింది జన్మస్థలము 23 ఆగస్టు 1939 దియూరి గ్రామం రాంచి బీహార్ రాష్ట్రం ఇప్పుడు ఝార్ఖండ్లో ఉన్నది భారతదేశం మరణము 30 సెప్టెంబర్ 2011 వయస్సు 72 సంవత్సరములు దియూరి గ్రామం తామరంచి ఝార్ఖండ్ భారతదేశం కళాశాల రాంచి విశ్వవిద్యాలయం చికాగో విశ్వవిద్యాలయం ఉద్యమం ఝార్ఖండ్ ఉద్యమం సంస్కృతిక పునరుద్ధరణ ఉద్యమం పురస్కారాలు పద్మశ్రీ సంగీత నాటక అకాడమీ అవార్డు ఆయన రాంచీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్గా భారత పార్లమెంటు ఎగువసభలో సభ్యుడు జీవిత చరిత్ర రామ్ దయాల్ ముండా రాంచి జిల్లాలోని గిరిజన గ్రామం దియూరీలో జన్మించినాడు రామ్ దయాల్ ముండా ఆమ్లేసాలోని లూథర్ మిషన్ పాఠశాలలో ప్రాథమిక విద్యను పొందాడు అతను ఉప డిజిటల్ పట్టణమైన కుంటిలో తన మాధ్యమిక విద్యను పొందాడు బ్రిటిష్ రామరాజ్యంలో స్వయం ప్రతిపత్తి కోసం చారిత్రాత్మక భిరసా ఉద్యమం హృదయ భూమిగా కుంటి ప్రాంతం ప్రపంచం నలుమూలల నుండి ముఖ్యంగా మానవ శాస్త్ర క్రమశిక్షణ నుండి పండితులను ఆకర్షించింది ముండా తన ఇతర స్నేహితులతో కలిసి తరచుగా విశిష్ట సందర్శకులను మార్గదర్శిగా వ్యవహరించాడు నార్మేడ్ జీడే మార్గదర్శకత్వంలో ఆస్ట్రో యాసియాటిక్ భాషల ఇండిక్ సమూహం పై చికాగో విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టు నుండి అంతర క్రమశిక్షణ వాతావరణంలో భాషా శాస్త్రంలో ఉన్నత విద్యను పొందడానికి ముండాకు అవకాశం లభించింది మూండ చికాగో విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పొందాడు తరువాత దక్షిణాసియా అధ్యయనాల విభాగం అధ్యాపకుడిగా నియమించబడ్డాడు జార్ఖండ్ ఉద్యమ నిర్వహణకు హాల్ ఝార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ ఏ జె ఎస్ యు అనే సంస్థను ఏర్పాటు చేశారు ఇది పరోక్షంగా 1985లో రాంచీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్గా ముండా నియామకానికి దోహదపడింది ఫలితంగా ఆయన రాష్ట్రానికి ప్రజల ఉద్యమానికి మధ్య రాజకీయ చర్చలు మాధ్యమంగా మారారు అందువల్ల జార్ఖండ్ కొత్త రాష్ట్ర ఏర్పాటును ప్రారంభించడానికి ఝార్ఖండ్ విషయంలపై కమిటీని ఏర్పాటు చేశారు 2007లో సంగీత నాటక అకాడమీ పురస్కారం అందుకున్నారు అతను 30 సెప్టెంబర్ 2011 రాంచీలో మరణించినాడు అవార్డులు సంగీత నాటక అకాడమీ 2007 పద్మశ్రీ అవార్డు 2010 ఈరోజు రామ్ దయాల్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తూ నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జెఏసి గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి సదా మీ సేవలో కర్నాటి




## లిభీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగాలి





**మహాన్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్( రాజ్ నాయక్ )** లిహైదరాబాద్, ఆగస్టు 23:లి భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక నాయకుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథిగా ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారులి విచ్చేసి భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో లిభీష్మా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ అధినేత శ్రీ బి. కోటేశ్వరరావులి ఈ విద్యాసంస్థను స్థాపించడం అభినందనీయమన్నారు. సామాన్య కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందిస్తూ, లిమానవ విలువలు, ఆధునిక విజ్ఞానం, మారుతున్న కాలానికి అవసరమైన నైపుణ్యాలు మరియు భారతీయ సంప్రదాయాలను సమన్వయం చేస్తూ విద్యను అందించాలనిలి ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లిభీష్మా ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ అధినేత శ్రీ బి. కోటేశ్వరరావులి మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో దశాబ్దాలు గడిచినా భారత విద్యావ్యవస్థలో ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు, పరిశోధనలు మరియు నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కాలానికి అనుగుణంగా విద్యా విధానంలో మార్పులు తీసుకురావడం అత్యవసరమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా పిల్లల్లో లిఆలోచనా శక్తి, విశ్లేషణాత్మక దృక్పథం, సృజనాత్మకత మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే విద్యా విధానం అవసరమనిలి తెలిపారు. ఈ లక్ష్యంతోనే భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్‌ను ప్రారంభించామని చెప్పారు. జపాన్, సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాల్లో అమలవుతున్న ఆధునిక విద్యా విధానాల నుంచి స్ఫూర్తి పొందుతూ లిఅనాలిటికల్ థింకింగ్, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్ మరియు పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చే విద్యనులి అందిస్తామని హామీ ఇచ్చారు. రేపటి ప్రపంచంతో మన పిల్లలు ధైర్యంగా పోటీ పడేలా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. లితెలంగాణ ఉద్యమకారులు శ్రీ అశోక్ గారులి మాట్లాడుతూ, జర్నలిస్టుగా, పొలిటికల్ అనలిస్ట్‌గా, విద్యావేత్తగా అనుభవం కలిగిన శ్రీ బి. కోటేశ్వరరావు స్థాపించిన భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ విద్యారంగంలో సానుకూల మార్పులకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి సమాజానికి అవసరమైన ఆధునిక, విలువలతో కూడిన విద్యను అందించడంలో భీష్మా సంస్థ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లిశ్రీ ఎస్‌పీ మనోహర్ గారు, సీఐ కాశీరాం నాయక్ గారు, సీఐ నాగమల్లు అంజన్న గారు, సీఐ ఏడుకొండలు గారు, స్థానిక నాయకులు శ్రీ రవి కుమార్ గుప్తా గారు, శ్రీ వినయ్ పటేల్ గారులి తదితరులు పాల్గొని భీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. లిభీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్‌లి ఆధునిక విద్యా విధానాలతో పాటు మానవీయ విలువలు మరియు భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ చిన్నారులకు బలమైన పునాది అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని యాజమాన్యం తెలిపింది. లిభీష్మా ఇంటర్నేషనల్ ప్లే స్కూల్‌లి ఖీబ్‌బతీవలి